ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అఖిల భారత సేవల అధికారుల వైద్య ఖర్చులు – శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి – తన వైద్యం నిమిత్తం ఒమేగా ఆసుపత్రి నందు వారు భరించిన రూ. 73,562/- ప్రతిపూర్తి - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి.ఇ) శాఖ

జి.ఓ. ఆర్. టి. సంఖ్య.1054 తేది: 10.05.2019

ఈ క్రింది వాటిని చదవండి:-

1) జి.ఓ. ఎం. ఎస్.సంఖ్య 189, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 19-12-2017.
2) జి.ఓ. ఎం. ఎస్.సంఖ్య 49, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 20-03-2018.
3) శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారి లేఖ, తేది 22-02-2019 అనుభందములతో
4) ప్రభుత్వము వారి లేఖ నం.GAD01-PERS0IAS (MERE)/6/2018-SC-E, తేది:04.04.2019 & 24.04.2019.
5) ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారి నుండి అందిన మెడికల్ బిల్లుల పరిశీలనా నివేదిక లేఖ నెం. APMR00008971/19/Dr.NTRVST/EHS/MR/2019, తేది:29.04.2019.

****

ఉత్తర్వు:

పై మూడవ నిర్దేశంలో శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారు, "పెల్విక్ మాస్" వైద్యం కొరకు, ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ నందు ది. 10.09.2018 నుండి 10.02.2019 ఖర్చు పెట్టిన రూ. 73,562/-ను ప్రతిపుర్తి చేయవలసినదిగా కోరినారు. పై నిర్దేశం నాలుగు నందు సదరు మెడికల్ బిల్లులను ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారికి పరిశీలన నిమిత్తము పంపగా వారు నిర్దేశం ఐదు పై మెడికల్ బిల్లుల పరిశీలించి రూ. 73,562/- అర్హత కలిగియున్నట్లు సిఫారసు చేసినారు.

2. పై ఒకటవనిర్దేశంలో జారీచేసిన ఉత్తర్వులప్రకారం, శ్రీమతి.సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారికి , "పెల్విక్ మాస్" వైద్యం నిమిత్తం తను ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ తేది: 08.12.2018 నుండి 08.02.2019 వరకు భరించిన వైద్యఖర్చుల ప్రతిపూర్తిగ (reimbursement of medical expenses) రూ. 73,562/-లు (అక్షరాలా డెబ్బై మూడు వేల ఐదు వందల అరువది రెండు రూపాయలు మాత్రమే) మంజూరుచేసినది.

3. పై పేరాలో మంజూరు చేసిన మొత్తాన్ని, సంబంధిత పద్దు క్రింద ఖర్చు వ్రాస్తూ శ్రీమతి.సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారి బ్యాంక్ ఖాతాకు జమ చేయవలసినదిగా సహాయ సంచాలకులు మరియు డి. డి. ఓ. చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారిని కోరడమైనది.

4. అమలులో వున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ మంజూరుకు ఆర్థిక శాఖ సమ్మతి అవసరంలేదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరుమీద జారీచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ)

ఈ క్రింది వారికి:

శ్రీ శ్రీమతి.సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్

సంచాలకులు,

చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి.

సహాయ సంచాలకులు మరియు డి. డి. ఓ.

చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ,

మంగళగిరి(నిజ ప్రతి ఐన మెడికల్ బిల్లులు జతపరచడమయినది.)

పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, విజయవాడ.

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి (ఎస్.సి.)